GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 18-03-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## పంటలకు సాగునీరు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే కాళ్ళ మీద పడిన రైతు
- దేవాదుల కాలువ ద్వారా గుండాలకు సాగునీరు విడుదల చేయాలి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత
- బురుజుబావి నుంచి వెల్మజాల వరకు దేవాదాలకు కాలువల వెంట పాదయాత్ర
- ఎండిన వరి పొలాలను పరిశీలించిన జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

3లో



### ఉపాధి లేక విదేశాలకు వెళ్తే..

## అక్కడా తప్పని మోసాలు

- ఉద్యోగాలు, ఇంటర్వ్యూల పేరుతో
- నిలువునా దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లు
- ఉద్యోగాల పేరుతో సోషల్‌మీడియాలో ఎర
- వాట్సాప్ కాల్స్‌లోనే సంప్రదింపులు
- పాస్‌పోర్టులు సీజ్ చేస్తున్న మాఫియా

సరైన ఉపాధి అవకాశాలు లేక పోవడంతో నిరుద్యోగ యువత ఎక్కడో ఓ దగ్గర ఉద్యోగం పొందాలని విదేశాలలో డాటా ఎంట్రీ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూ సైబర్ మాఫియా చేతిలో చిక్కుతున్నారు. అక్కడకు వెళ్లిన నిరుద్యోగ యువత మాఫియా చెప్పినట్లు చేయలేదంటే..గంటల తరబడి ఎండలో నిలబెట్టటం.. కప్ప గంతులు వేయాలంటూ తదితర శిక్షలు విధిస్తూ చిత్ర హింసలకు గురిచేస్తూ తమ దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

మిగతా 2లో



## మర్రిగూడ అగ్రికల్చర్ నూతన ఏఓగా సాహస్

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలానికి నూతన అగ్రికల్చర్ ఏఓగా ఎం. సాహస్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో సూర్యాపేట జిల్లాలో ఏఈఓగా పనిచేసిన ఈయన టిజిపిఎస్సి ద్వారా అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ఇక్కడ పని చేసిన ఏఓ హేమలత దేవరకొండకు వెళ్లారు..



## బైక్‌ను ఢీకొట్టిన ఆటో ఇద్దరి అరెస్ట్

బంజారాహిల్స్,మార్చి 17: రాంగ్‌రూట్‌లో వచ్చి ప్రమాదానికి కారణం కావడమే కాకుండా బైక్ నడిపిస్తున్న వ్యక్తిపై దాడి చేసి డబ్బులు ఎత్తుకెళ్లిన వారిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బంజారాహిల్స్ రోడ్ నెం 13లో నివాసం ఉంటున్న రాఘవేంద్ర అనే యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 15న అర్ధరాత్రి దాటిన తర్వాత మాదాపూర్‌లో సెకండ్ షో సినిమా చూసి బైక్‌మీద ఇంటికి బయలుదేరాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45నుంచి బాలకృష్ణ ఇంటివద్ద కుడివైపునకు తిరిగే సమయంలో రాంగ్‌రూట్‌లో వచ్చిన ఆటో బైక్‌ను ఢీ కొట్టింది. ఆటోడ్రైవర్‌ను రాఘవేంద్ర ప్రశ్నించాడు. దీంతో ఆటోడ్రైవర్ బూతులు తిట్టడంతో పాటు బైక్‌ను ఫాలో చేస్తూ కొంతదూరం వెంబడించి ఆటోను అడ్డుపెట్టారు. రాడ్‌తో దాడి చేసి కేసు పెడ్తానంటూ బెదిరించి రూ.5వేలు వసూలు చేశాడు. అతడితో పాటు మరో వ్యక్తి జుబైర్ రాఘవేంద్రకు సాయం చేస్తున్నట్లు నటించి మరో రూ.1000 వసూలు చేశాడు. బాధితుడు సోమవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ఆటోడ్రైవర్ వీరప్ప నాయక్‌కు జుబైర్ స్నేహితుడు అని తేలింది. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## తిమ్మారెడ్డిపల్లిలో ఘనంగా బీరప్ప జాతర మహోత్సవం...!

- బోనాలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మహిళలు...!
- అలరించిన పోతురాజుల విన్యాసాలు...!
- జాతర మహోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు..భక్తులు...!

7లో



## ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణపై చట్టభద్దత చెయ్యాలని డిమాండ్

- హత్నూర మూడవరోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు
- మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్ఎస్పి జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్ మాదిగ

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తహశీల్దార్ కార్యాలయ ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దిక్షలు మూడవరోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్ఎస్పి జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్ మాదిగ పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణపై చట్టభద్దత చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆ తరువాతనే గ్రూఫ్1, గ్రూఫ్2, గ్రూఫ్ 3, గ్రూఫ్ 4 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు విడుదలచెయ్యాలనిడిమాండ్ చేశారు. అప్పటివరకు ఎలాంటి ఉద్యోగా నియామకాలు చెప్పట్ట వద్దని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఎస్సి వర్గీకరణపై జస్టిస్ శమీన్ అక్తార్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో లోపాలను సవరించలని కోరారు. అంతేకాకుండ జరగబోయే మంత్రివర్గ విస్తరణలో జనాభా దామాషా ప్రకారము మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ, బక్కోల్ల నర్సింలు మాదిగ, ఎర్రోళ్ల రాజు మాదిగ, ఉషనగాళ్ల ఎల్లేష్ మాదిగ, దేవుళ్లపల్లి నల్లేష్, నల్లోళ్ళ అనిల్ కుమార్, కోణంపేట సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడాలి...!

- ఆటో డ్రైవర్లకు దుస్తల పంపిణీ అభినందనీయం...!
- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...!
- ఐవీఎఫ్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ...!



**క్రైమ్ మిర్రర్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ట్రాఫిక్ నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు తోడ్పాటు అందించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిజాయితీ పనిచేయాలన్నారు. అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఇబ్బందులు కలగకుండా సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తోడ్పాడాలన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందించడం అభినందనీయమని రొంపల్లి సంతోష్ కుమార్ ను అభినందించారు. అదేవిధంగా రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం తమవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీంతో పాటు శాంతి భద్రతల పరిరక్షకు కూడా సహకారం అందిస్తామన్నారు. ఆటో డ్రైవర్లు కూడా పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి, రూరల్ సీఐ నగేష్, పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జయప్రసాద్, కార్యదర్శి అనిల్ కుమార్, డా.శివకుమార్, పోలీసు శాఖ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు ఎంతో ప్రమాదకరం...

- ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోని అప్రమత్తంగా ఉండాలి...!
- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి..!
- డిజిటల్ బెదిరింపులపై 1930కు ఫిర్యాదు చేయాలి...!
- తాండూరులో సైబర్ నేరాలపై అవగాహన, పోస్టర్ ఆవిష్కరణ..!

**క్రైమ్ మిర్రర్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** దోపిడిలు, దొంగతనాల కన్నా సైబర్ నేరాలే అంత్యంత ప్రమాదకరమని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో తాండూరు డీఎస్పీ బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూపొందించిన సైబర్ నేరాలపై అప్రమత్తత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారని అన్నారు. భారత దేశంలో రూ.30వేల కోట్ల సైబర్ నేరాలు జరిగాయని వెల్లడించారు. ప్రజల అమయాకత్వం,భయం,నిర్లక్ష్యం తదితర అంశాలను అసరాగా చేసుకుని సైబర్ మోసాలు చేస్తారని అన్నారు. డిజిటల్ అరెస్టులు అంటూ ఎవ్వరు చేయరని,అలాటి కాల్స్ వస్తే ధైర్యంగా టోల్ ఫ్రీ



నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు అవగాహ న పెంచుకుంటేనే సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపవచ్చన్నారు. అంతకుముందు సైబర్ క్రైం డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి 26 రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నగేష్, పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. జయప్రసాద్, కార్యదర్శి అనిల్ కుమార్, డా.శివకుమార్, పోలీసు శాఖ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అంబేద్కర్ కు అడుగడుగునా అవమానం

**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి :** అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే నాగరాజు బిజెపి ప్రభుత్వం ఢిల్లీలో అంబెద్కర్ విగ్రహాన్ని తొలగించిందని ఇండియన్ పీనల్ కోడ్ ను భారత న్యాయ సంహితగా మార్చిందని చేసిన వ్యాఖ్యలు అర్థరహితని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. ఈసందర్భంగా మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత రాజ్యాంగంలో 370 ఆర్టికల్ మరియు లౌకికవాదం అనే అంశాలను పొందుపరచాలని కోరినప్పుడు అది జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తుందని ముందే ఊహించి తిరస్కరించినందుకు లౌకికవాదం ముసుగులో అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించిందని అన్నారు. అంబెద్కర్ అప్పటి ప్రధాని నెహ్రూతో విభేదించడం వల్లనే 1952 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రూ అంబెద్కర్ గారికి కాంగెస్ టికెట్ ఇవ్వకుండా తన ఇంట్లో పని మనిషిని పోటీకి దింపి వ్యతిరేక ప్రచారం చేసి అంబెద్కర్ ను ఒడిస్తే ఇలాంటి మేధావులు చట్టసభల్లో అవసరం అని భావించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ మద్దతుతో రాజ్యసభకు పంపించింది అన్నారు. 2014 సంవత్సరంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే అంబెద్కర్ గారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో ఆవిష్కరించారని వారు పుట్టిన చదివిన మరణించిన తదితర అయిదు ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది అరుదైన గౌరవం ఇచ్చారని అన్నారు. అంతేకాకుండా అంబెద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసిన ఘనత మోడీదే అన్నారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల తరువాత మోడీగారి క్యాబినెట్లో 12 మంది దళితులకు 8 మంది గిరిజనులకు స్థానం కల్పించి సామాజిక సమానత్వం చాటుకున్నారని కొనియాడారు. అంతేగాకుండా 1949 నవంబర్ 26న భారత పార్లమెంట్ చేత ఆమోదించబడి 1950 జనవరి 26 రోజున అమలులోకి వచ్చింది కాబట్టి నవంబర్ 26రోజును భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా 2015లో బీజేపీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అంబేద్కర్ అరుదైన గౌరవం ఇచ్చిందన్నారు. అంబేద్కర్ గారి జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి చేత ఆమోదింపచేసిన ఘనత మోడీగారిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల మెప్పు కోసం తెచ్చిన వక్ఫ్ బోర్డు చట్టం అంబెద్కర్ రాసిన రాజ్యాంగంలో వక్ఫ్ బోర్డు చట్టం లేదని అందుకే వక్ఫ్ బోర్డు చట్టానికి సవరణ చేయాల్సిందేనని కుండబద్దలు కొట్టినట్టు చెప్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబెద్కర్ అంటే గిట్టదు కాబట్టే 1993లో భారతరత్న ప్రకటించి ఇవ్వకుంటే మోడీజీ ప్రధాని అయ్యాకే భారతరత్న అందజేసి అంబెద్కర్ గౌరవాన్ని కాపాడారని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కఠినతరం చేసి నేరాలను నియంత్రించడానికి మాత్రమే చట్టాలను మార్పు చేసిందన్నారు. కానీ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతి భవన్ ను, ప్రజా భవన్ గా టిఎస్ ను టిజీగా, నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా, తెలంగాణా విగ్రహాన్ని సోనియాగాంధీ రూపంలోకి తెలంగాణా రాజముద్రను మార్చలేదా అని ఎద్దేవాచేశారు.

## ఉపాధి లేక విదేశాలకు వెళ్తే.. అక్కడా తప్పని మోసాలు


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమవుతుండటంతో ఏదో ఒక ఉద్యోగం సాధించాలని అందుకు సోషల్‌మీడియా, తెలిసిన వారిపై ఆధారపడుతున్నారు. కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టడంతో పాటు, తాము కూడా ఉద్యోగం చేయాలంటే ఎక్కడైతే ఏంటి అనే ధోరణితో తెలిసి, తెలియక చాలా మంది విదేశాల నుంచి నిర్వహించే సైబర్ మాఫియా చేతిలో చిక్కుకొని ఆయా దేశాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాటా ఎంట్రీ పేరుతో విదేశాలలో ఉద్యోగాలంటూ సోషల్‌మీడియాలో ప్రకటనలు ఇస్తూ చైనా సైబర్‌నేరగాళ్లు భారతదేశంలో ఉండే యువతను ఆకర్షిస్తున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లతోనే సంప్రదింపులు జరుపుతూ, ఇక్కడి వారి టైపింగ్ స్పీడ్, ఇంగ్లిష్ స్పీకింగ్ స్కిల్స్‌ను తెలుసుకొని ఎంపికయ్యావంటూ విదేశాలకు పిలిపించుకుంటూ సైబర్‌నేరాలలో శిక్షణ ఇప్పిస్తున్నారు. అక్కడకు వెళ్లిన వారితో అగ్రిమెంట్లు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉండే ఆయా దేశాలలోని అమాయక పౌరులను ఏదో ఒక విధంగా మాయలో వేసి డబ్బు సంపాదించే సైబర్ నేరాలలో ఉద్యోగాలు చేయిస్తున్నారు. దుబాయ్, కంబోడియా దేశాలలో గతంలో సైబర్ మాఫియా చేతిలో చిక్కుకున్న తెలుగురాష్ట్రాలకు చెందిన పలువురు గతేడాది మే నెలలో విడుదలయ్యారు. ఇటీవల థాయిలాండ్, మయన్మార్ సరిహద్దులలో భారీ ఎత్తున జరుగుతున్న సైబర్‌మాఫియాకు సంబంధించిన పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. అక్కడ చిక్కుకున్న తెలంగాణకు చెందిన పలువురు యువకులను అక్కడి సైన్యం ఆ మాఫియా నుంచి కాపాడి భారత్‌కు పంపించిన విషయం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీనిపై తెలంగాణ సైబర్‌సెక్యూరిటీ పోలీసులు కేసులు సైతం నమోదు చేశారు.



## పెద్ద ఏడిగిలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**జుక్కల్ క్రైమ్ మిర్రర్ :**కామారెడ్డి జుక్కల్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్ద ఏడ్గిలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు పరీక్షలు ఎటువంటి ఒత్తిడి లేకుండా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయిల్వార్ మారుతి,విఠల్ గాయక్వడ్,బండారి బాలాజీ,బిరదర్ మారుతి,సాయికర్ణ జాధవ్,అరుణ్ అస్పత్వర్,ఖండేరావు,రవీందర్,సునీల్,సుభమ్ తదితరులు పాల్గొన్నారు.

## యస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి - ఎమ్మార్పియస్



**ఆత్మకూర్ (యం)మార్చి 17(క్రైమ్ మిర్రర్):** ఆత్మకూర్ (యం) మండలం: యస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆత్మకూర్ (యం ) మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం లో మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ యస్సీ వర్గీకరణ చట్టం అమలు లేకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం ద్వారా ఎస్సి లలోని మాదిగల కు, ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం జరిగుతుందని ప్రభుత్వం వర్గీకరణ చట్టం అమలులోకి తీసుకు వచ్చిన అనంతరం మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరడం జరిగింది. వర్గీకరణ సంపూర్ణ మైన అమలు కోసం ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు భూషి చంద్రయ్య మాదిగ,మామిడి అనిల్ మాదిగ,గజ్జెల్లి పవన్ మాదిగ, కానుకుంట్ల స్వామి మాదిగ, గట్టు బాబు కుమార్ మాదిగ, కదిరే శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల రైతులకు దేవాదుల కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి దేవాదులకు కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసి చెరువులు నింపాలని కోరుతూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి ఆమె బురుజుబావి నుంచి వెల్మజాల వరకు దేవాదుల కాల్వ వెంట పాదయాత్ర చేశారు. సాగునీరు అందక మండలాలలో వేలాదికరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఇది ప్రభుత్వ వైఫల్యమైనది ఆలేరు మాజీ ఎమ్మెల్యే గోంగిడి సునీత మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు ఎండిన వరి పొలాలను పరిశీలించి పలువురు రైతులు కలిసి తమ పొలాలు ఎండిపోయాయని బోరున విలపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీరు లేక పంట పొలాలు ఎండి రైతులు నానా కష్టాలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వము చోద్యం చూస్తుందని ఆరోపించారు ప్రభుత్వము రైతులను పట్టించుకునే పాపాన పోవడం లేదని సాగునీరు విడుదల చేయాలన్న సోయి లేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందని విమర్శించారు దేవాదుల కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఇబ్బంది లేకుండా ఉన్నారని, సమృద్ధిగా సాగునీరు అందిందన్నారు. పంటలకు నీరందించడంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సైతం విఫలమయ్యారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే కరువు అన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బురుజుబావిలో పొలం ఎండిపోయి



కంటతడి పెట్టిన రైతన్నను గొంగడి సునీత మహేందర్రెడ్డి ఓదార్చారు. రైతులకు సాగునీరు ఇవ్వాలని వేడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా తయారయిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తినే ప్రతి గింజ మీద రైతు చెమట చుక్క ఉంటుందిని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం వెల్మజాల కూడలిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తదనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యండి ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు సంగి బాలకోమురయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మమత, సోషల్ మీడియా కన్వీనర్ బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కొలుకొండ రాములు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

### గుండాల మండల ఆశ వర్కర్స్ ముందస్తు అరెస్ట్




**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: ఆశా వర్కర్స్ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించేలా అసెంబ్లీ సమావేశంలో నిర్ణయించిన వేతనం అమలు చేయాలని గుండాల మండల సుద్దాల ఆశ కార్యకర్తల సంఘం కాసం శోభ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గుండాల మండలం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ ముందస్తు అరెస్ట్ పై వారు మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్ కార్యకర్తలకు అతి తక్కువ వేతనం చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం శిక్షణ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎం ప్రమోషన్లు ఇవ్వాలని, ఏఎన్ఎం పోటీ పరీక్షలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో దశల వారీగా పోరాడతామని హెచ్చరించారు. ముందస్తు కోసము అరెస్టు అయిన ఆశ ఆశ వర్కర్స్ సుజాత, శోభ, రామ, సరిత, జయలక్ష్మి ,నవనీత, లక్ష్మి తదితరులు అరెస్ట్ అయ్యారు.

# విద్యుత్ బకాయిలను విడుదల చేయాలని పొన్నం ప్రభాకర్ ను కోరిన ? కోలిపాక లక్ష్మణ్

- బిల్లులను చెల్లించాలని అధికారుల ఒత్తిడి అయోమయంలో వృత్తిదారులు - గోపి రజక



**హైదరాబాద్, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీలో 150 కోట్లు విద్యుత్ బిల్లుల గురించి గతంలో కేటాయించిన బడ్జెట్ ను తక్షణమే విద్యుత్ బకాయిల కోసం విడుదల చేసి వృత్తిదారులను ఆదుకోవాలని సోమవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖామంత్రివ పొన్నం ప్రభాకర్ ని కలిసి మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, కాప్ర మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజక వృత్తిదారులు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులు కట్టాలని విద్యుత్ అధికారులు ఒత్తిడి పెంచడంతో అయోమయంలో పడ్డారని కావున గతంలో కేటాయించిన బడ్జెట్ ను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకాన్ని మా ప్రభుత్వం ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగిస్తామన్న విషయాన్ని కోలిపాక లక్ష్మణ్ బీసీ మినిస్టర్ గారికి గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం కావున రజక వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రతి కుటుంబానికి 2 లక్షల రూ. ఎలాంటి బ్యాంక్ షరతులు లేకుండా ఇవ్వాలని కోరారు. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ ఎవరైనా వృత్తిదారులను ఉచిత విద్యుత్ విషయంలో ఇబ్బంది పెడితే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన బీసీ మంత్రివర్యులకు రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

- మల్లన్న సాగర్ నుంచి ఒక టీఎంసీల నీళ్లు తెచ్చి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించి ఎండిపోతున్న పొలాలను కాపాడాలి.
- సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకుల డిమాండ్




**భువనగిరి, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణం రూ. 500 కోట్ల రూపాయలు కేటాయించాలని, ఎండిపోతున్న పొలాలకు సాగునీరు అందించడానికి మల్లన్న సాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు బస్వాపురం ప్రాజెక్టు తేవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టి.ఎన్.జి.ఓ భవన్, భువనగిరిలో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్ సమావేశాల్లో రూ. 500 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరగగా ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 10 మండలాలు 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు ప్రభుత్వము నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని అన్నారు. 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం, లప్పనాయక్ తండ, చౌకులతండ గ్రామ ప్రజలకు ఇండ్లకు, భూములకు పరిహారంతో పాటు నూతన గ్రామాల నిర్మాణం కూడా పూర్తి అవుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇన్చార్జి మంత్రి, బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని శాసనసభ్యులు కూడా నిధులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఎండల తీవ్రత వల్ల బస్వాపురం ప్రాజెక్టులో ఉన్న నీళ్లు కూడా తగ్గాయని వెంటనే మల్లన్న సాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్లు తీసుకువచ్చి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులు నింపి సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని వారు కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ తక్షణము 500 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, నిర్వాసితులను ఆదుకోవాలని, ఒక టీఎంసీ నీళ్లు తీసుకురావాలని తీర్మానం ప్రవేశపెట్టగా ఇంకా ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ సర్పంచ్ లు కొండ స్వామి, ఎదునూరు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజాసంఘాల నాయకులు కొండ అశోక్, గంధమల్ల మాతయ్య, మోటె ఎల్లయ్య, వడ్డెబోయిన వెంకటేష్, రాంపల్లి వెంకటేష్, శీలం స్వామి, నకిరేకంటి బాలయ్య, ఏ. ఐలయ్య, ఎడ్ల నారాయణరెడ్డి, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య



# ఈనెల 18న పోతేపల్లిలో మెగా హెల్త్ క్యాంప్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 18న వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో షుగర్ పరీక్షలు, కంటి, జనరల్ పరీక్షలు, గుండె చికిత్స కు సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేయబడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పోతేపల్లి.. గ్రామ పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# మోడల్ స్కూల్ వార్షిక దినోత్సవం

- ముఖ్యఅతిథిగా అడ్వకేట్ ఎండి రహీం
- పదవ తరగతి ఉత్తీర్ణత లో పదికి పది శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మనీ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు

**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో వార్షిక దినోత్సవాన్ని వైభవంగా మరియు సంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా అడ్వకేట్ ఎండి రహీం హాజరయ్యారు అడ్వికేట్ తన ప్రసంగంలో తల్లిదండ్రులు రోజుకు కనీసం ఒక్కసారైనా తమ పిల్లలతో సంభాషించుకోవాలని ముఖ్యంగా రాత్రి భోజనం సమయం లో ఉండాలని కోరారు పిల్లలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు ఈ కార్యక్రమం ప్రారంభం నుండి సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చక్కగా సమన్వయంగా చేసుకున్నారు విద్యార్థుకు అవార్డు విజేతలను ఉత్సాహపరచడం వంటి కార్యక్రమాలు జరిగాయి అన్ని తరగతుల విద్యార్థులు ఈ కార్యక్రమానికి చురుగ్గా పాల్గొని నాయకత్వం వహించడం ద్వారా ఈ కార్యక్రమం అద్భుతంగా జరిగింది వివిధ కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు పదవ తరగతి ఉత్తీర్ణతలో పదికి పది శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మనీ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# త్రోబాల్ పోటీలకు ఎంపికైన గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పందిరి సహస్ర లక్ష్మి, మహమ్మద్ ముబాసిర్ అలీ స్టాండ్ బై విభాగంలో పోకల ప్రీతిజెస్సీ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోల గోవర్ధన్ , వ్యాయామ ఉపాధ్యాయుడు గంగపురం రాము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి, వారి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల మండల యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం నాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్ల వేతనాలు పెంచి, రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్ హాజరై ఆశా వర్కర్ల ధర్నా కు మద్దతు తెలిపారు. అనంతరం తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ ( సిఐటీయు) మండల అధ్యక్షురాలు గంగుల జయమ్మ, కార్యదర్శి పోశబోయిన సైదమ్మ, నాయకులు యస్ పుష్పలత, కె బాగ్యమ్మ, బి లక్ష్మి, రేణుక, వి సైదమ్మ, సిఐటియు నాయకులు రాములు, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి కొరతను తీర్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు**



**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల జనగాం గ్రామంలో వేసవి కాలంలో గ్రామ ప్రజలు మంచినీటి సమస్యలు రాకుండా గ్రామ ప్రజల విన్నపం మేరకు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో ఎస్సీ కమిటీ హాల్ వద్ద బోరు మంజూరు చేయడంతో నీళ్లు పుష్కలంగా పడడంతో బోరు మోటారు బిగించి ప్రారంభించడం జరిగింది. అనంతరం నారాయణపుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ద్యేయం అని అన్నారు. గ్రామ ప్రజలు నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి చేరిన క్షణంలోనే జనగాం గ్రామానికి తన సొంత నిధులతో బోరు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఏ సమస్యలు ఉన్న రాజన్న దృష్టికి తీసుకెళ్తే క్షణాలలో పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి ఒక అన్నగా అండగా ఉండే మన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మనకు ఎంఎల్ఏ గా ఉండడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నారాయణపూర్ మండలంలోనీ ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకొని అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన నాయకులని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు ఏపూరి సతీష్, కరంటోతు బిక్షపతి నాయక్,,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,సీపీఐ గ్రామ కార్యదర్శి కప్పల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య, మంచాల జంగయ్య,మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు ఎస్కె బడేసాబ్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య, గడ్డం వెంకయ్య, ఎర్ర లక్ష్మయ్య, బైకానీ యాదయ్య,మంచాల దశరథ తొల్పునూరి యాదగిరి, బోల్లెపల్లి బిక్షపతి, గడ్డం వీరయ్య, ఎస్సీ కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు గొందిగళ్ళ యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,బక్కతట్ల వెంకటేశం,వంగూరి శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నరసింహ,లోడే బాలయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు బైకాని కృష్ణ, గ్రామపంచాయతీ కారోబార్ లోడే యాదయ్య, సిబ్బంది చుక్క పరశురామ్,చుక్క గాలయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



భగత్ సింగ్ కాలనీ కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కాలనీవాసులు అందరు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జంగయ్య గోపాల్ లు మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, మిషన్ భగీరథ వాటర్, అండర్ డ్రైనేజ్, రోడ్డు తదితర సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఐక్యమత్యం అందరి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగడంతో పాటు కాలనీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి పథంలో ముందంజలో ఉండవచ్చని, కల్వకుర్తి పట్టణానికి భగత్ సింగ్ కాలనీ నీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

**భగత్ సింగ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక**

భగత్ సింగ్ కాలనీ గౌరవాధ్యక్షులుగా జయప్రసాద్, అధ్యక్షులుగా ఎముక జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా నాగభూషణ్, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి, జగదీష్, గౌరవ సలహాదారునిగా శంకర్ నాయక్, కార్యదర్శులుగా రాజు,మహేష్, చంద్రశేఖర్, అమర్‌నాథ్ రెడ్డి, సాయిబాబు, పరిపూర్ణాచారి, లక్ష్మారెడ్డి, సలహాదారులుగా గోపాల్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, సుల్తాన్, ప్రచార కార్యదర్శిగా బాలయ్య, సోషల్ మీడియా ఇంచార్జ గా శివ, లా అండ్ ఆర్డర్ కార్యదర్శిగా గౌతమ్, కార్యవర్గ సభ్యులుగా జోగిరెడ్డి, వెంకట రామకృష్ణ, రాజు, బాలరాజు, చిరంజీవి, తిరుపతయ్య తధితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి: సభావట్ కళ్యాణ్




**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** రాబోవు ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని %ూదీవూ% స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ సభావట్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సోమవారం సిటీ కళాశాలలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు %దీజ,ూజ,ూ% బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు. గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా కూడా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,%ఝు×% కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు %ఎజ% లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,%ఝు×%, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డులను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల అధ్యక్షుడు జితేందర్, నగర కార్యదర్శి రవితేజ , విద్యార్థి నాయకులు సంతోష్ ,సందీప్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథిగా హాజరైన హయత్ నగర్ సీఐ**



**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటి పరిధిలోని పసుమాముల గ్రీన్ సిటీ కాలనీలో రంజాన్ పండుగ సందర్భంగా కాలని అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ముస్లీం పెద్దలు షేక్ వలి, సలీం, ఖాదర్లను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇలాంటి అనుబంధం కొనసాగిస్తూ, మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మతపరమైన వేడుకలను కలిసి జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందన్నారు.కాలనీలోని హిందూ, ముస్లిం కుటుంబాలన్నీ కలిసి ఒకే చోట ఆస్వాదించిన ఈ ఇఫ్తార్ విందు, మత సామరస్యానికి చక్కటి ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగరాజ్, కళ్యాణ్, గోవిందరావు, కృష్ణ గౌడ్, బ్రహ్మనాయుడు, శ్రీకాంత్, సత్యనారాయణ, వంశీ, లింగా నాయక్, లింగాస్వామి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాల్యమిత్రుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల జనగాం గ్రామానికి చెందిన ఏర్పుల సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వావిళ్ళపల్లి మాజీ సర్పంచ్ జక్కర్తి పాపయ్య బాల్యమిత్రుడు ఏర్పుల సత్యనారాయణ కుటుంబాన్ని సోమవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 50 కేజీల బియ్యం, 20 కేజీల నూనె నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదటి తిరుమలేష్, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దొటి జంగయ్య, సత్తయ్య యాదయ్య, అందోజు దశరతాచారి, మంచాల ఐలయ్య, గడ్డ%శీ% అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య నివారణకు కృషి- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**సొంత నిధులతో పవరు బోరు వాల్స్ మరమతులు**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్లోని అన్ని కాలనీలో వేసవికాలంలో నీటి సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆమె గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రు నగర్ మరియు ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా పవర్ బోరు కు సంబంధించిన నీటి వాల్స్ పాడైపోవడంతో నీటి సరఫరా ఇబ్బందిగా ఉందని ఆయా కాలనీ వాసులు కార్పొరేట్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ 10 నీటి వాల్స్ వరమతులకు సొంత నిధులు ఇచ్చి మరమ్మతులు చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ , బైరు అనిల్, సిద్ధిరాములు, నరహరి రావు, నగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, మర్రి శీను, సూర్య ప్రకాష్, శ్రీను, శశి, హబీబ్, పద్మ, శైలజ, లక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# భగవంతు రెడ్డికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నేతలు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలం లోని సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దం సంజీవరెడ్డి తండ్రి బద్దం భగవంతు రెడ్డి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కాగా వలిగొండ మండల కాంగ్రెస్ నేతలు భగవంతు రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, నాయకులు చిలుకూరు సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, పాలకూర వెంకటేశం, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో ఆక్రమణల కూల్చివేత

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాగా సోమవారం రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమిష్టిగా కూల్చివేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రక్కన ఉన్నటువంటి అత్యంత విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురై కట్టడాలు నిర్మించడం జరిగిందని సమాచారంతో సోమవారం ఉదయం రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ సిబ్బందితో కలిసి జేసీబి ల సహాయంతో కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణ కట్టడాలను చేసినట్లయితే కూల్చి వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏంఆర్ఐ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బిల్ కలెక్టర్ బాబు, పోలీస్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## మంచినీటి సమస్యపై జలమండలి జనరల్ మేనేజర్ ను కలిసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



**బాలానగర్, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి అధికారులకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లో వివిధ కాలనీ మరియు బస్తీలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచినీటి సరఫరా విషయంలో లో ప్రెషర్ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్ ను కలిసి డివిజన్ లో గతంలో ఏ విధంగానైతే వాటర్ ప్రెషర్ తో వస్తుందో పైనుండి అదేవిధంగా డివిజన్ల వారిగా సప్లైలకు ఆటంకం లేకుండా లో ప్రెజర్ సమస్య రాకుండా సమస్యని పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జనరల్ మేనేజర్ ప్రభాకర్ స్పందిస్తూ ఏజీఎం, మేనేజర్లతో చర్చించి సమస్య తలెత్తకుండా ప్రెషర్ తో కూడిన మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, సురేంద్ర నాయుడు, కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను రోడ్లపై వేయకూడదని సూచిస్తూ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచ్ఎంసీ, శానిటేషన్ అధికారి శ్రీనివాస్ రావు పారిశుధ్య సిబ్బంది తో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీ చేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ముఖ్యంగా చెత్తను వీధుల్లోనూ, కాలువలోనూ, చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, కైసర్, ఇస్మాయిల్, పోశెట్టిగౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, ఖలీమ్, రసూల్, రాజ్యలక్ష్మి, సౌందర్య, పుట్టం దేవి, జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, మార్చి 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీ" లో బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీలో విధులు మానేశాడు. బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి బాబర్ సింగ్ యాదవ్ కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లిలో ఘనంగా బీరప్ప జాతర మహోత్సవం...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆధ్యాత్మికత చింతనతో ప్రశాంత జీవనం చేకూరుతుందని తిమ్మారెడ్డి పల్లి గ్రామస్తులు అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప 3వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవంలో మహిళలు బోనాలు ఎత్తుకొని బీరప్ప స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.దారిపొడవు నా డప్పు చప్పుళ్ల మధ్య పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిజాంపేట్ కార్పొరేషన్ లో మినీ స్టేడియం కోసం 5 ఎకరాల స్థలం కేటాయించండి.. ఆకుల సతీష్

**కూకట్ పల్లి, మార్చి 17 క్రైమ్ మిర్రర్ :** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు నాలుగు లక్షల పైచిలుకు జనాభా గల కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగస్తులు, వ్యాపారులు, చదువుకున్నవారు దేశం మొత్తం నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉన్నారు. శని, ఆదివారాలు పిల్లలు, పెద్దలు, క్రీడాకారులు ఆడుకోవడానికి, శారీరక వ్యాయామం కోసం ఎలాంటి ఆట స్థలం లేకపోవడం వల్ల ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో మినీ స్టేడియం ఏర్పాటు చేసుకోవడం కొరకు 334/186లో స్థలం కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 454, 323 దుండిగల్ లావణ్య పట్టా భూముల్లో అక్రమంగా గెస్ట్ హౌస్ నిర్మాణదారులపై గతంలో నామమాత్ర పు చర్యలు తీసుకున్న మళ్లీ అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమి బోర్డు తొలగించడంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మూడు గెస్ట్ హౌస్ తక్షణమే చేసి 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. 166/9, బౌరంపేట్ లో సరైన ఎన్ఓసి లేకుండానే, సర్వే నెంబర్ 166/1 చెరువు వద్ద విలువైన ప్రభుత్వము అక్రమంగా ఎలాంటి రెవెన్యూ ఎన్ఓసి లేకుండా ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూమి 5 ఎకరాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా, నిజమైన రైతులు 166 సర్వే నెంబర్లు చిన్న చిన్న వ్యవసాయ అవసరాలకు నిర్మిస్తే కూల్చివేసి నోటీసులు ఇచ్చిన దుండిగల్ ఎంఆర్ఓ ద్వంద వైఖరి పై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఎల్ల స్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ లో పంజా విసురుతున్న కుల వివక్షత

- ఓర్వలేక అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన పెత్తం దారులు
- దళితులకు గుళ్లోకి ప్రవేశం లేదు
- గ్రామంలో ఇప్పటికి కులవిక్షత పాటిస్తున్న పెత్తందారులు
- గ్రామంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు
- హొటళ్లలో రెండుగ్లాసుల విధానం కొనసాగింపు
- విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను అదులోకి తీసుకున్న పోలీసులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17 :** సమాజమా నీవు తలెక్కడా పెట్టుకుంటావు. దళితులను ఈ హైటెక్ యుగంలో కూడ మనుషుల లాగ చూడడం లేదు. కుల వివక్షా ఎక్కడ ఉన్నది అనే వారు ఎల్లాపూర్ వెలితే కనిపిస్తుంది. చంద్రమండలం మీద వెళ్లి నివసించాలని తలుస్తున్న నేటి నాగరిక కాలంలో ఈ అనాగరిక కృత్యాలు ఏమిటని అభ్యుదయ వాదులు ప్రశ్నిస్తున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని ఎల్లాపూర్ గ్రామం అదొక పల్లెటూరు. అక్కడ కుల వివక్షత మాత్రం ఉగ్రరూపం దాల్చింది. ఆ గ్రామంలో ఇప్పటికి దళితుల పై భయంకరమైన కుల వివక్షతను చూపెడుతున్నారు. మనుషులను మనుషుల లాగ చూడడం లేదు. అక్కడ కిరాణా షాపుల్లో సామాను కొంటె చిల్లర వాపసు ఇచ్చే సమయంలో డబ్బులు పై నుండి వేస్తారు. దళితులను ఇక ఇండ్లలోకి రానివ్వరు. ఉన్న ఈ చిన్న ఊరిలో కుల వివక్షత రూపం ఒక మర్రి చెట్టు మాదిరి ఊడలు ఊరి భూమిలోకి పాతుకుపోయినాయంటే అతిశయోక్తి కాదేమో. గ్రామంలో దళితుల పరిస్థితి ఇంకా దయనీయంగా ఉంది. ఇక్కడ హొటళ్లలో రెండుగ్లాసుల విధానం ఇంకా కొనసాగుతుంది. చాయ్ తాగుదామని హొటల్ కి వెలితే దళితులకు ఒక గ్లాసు ఇతర వర్గాల వారికి మరొక గ్లాసు లొ చాయ్ ఇస్తారు. చాయ్ తాగి డబ్బులు ఇయ్యాలంటే చేతికి ఇస్తే తీసుకోరు టేబుల్ పైన పెట్టాలి. ఇక కొంచెం అయిన చైతన్యం అవుదామని భాభాసాహెబ్ విగ్రహాన్ని ప్రభుత్వ అధికారులు సమక్షంలో ఆవిష్కరించారు ఆ గ్రామ దళితులు. అక్కడే కడుపు మంటతొ రగిలి పోయిన పెత్తందార్లు



ఎలాగైనా విగ్రహాన్ని తొలిగించాలని కుట్ర పన్నారు. ఎన్నో సార్లు ఈ విగ్రహం ఏర్పాటు ను వ్యతిరేంచి ఆదివారం రాత్రి ధ్వంసం చేసి వారి వక్రబుద్ధిని విగ్రహం పై చూపించారు. ముగ్గురు వ్యక్తులు కలిసి విగ్రహం ధ్వంసం చేసినట్టు గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎలాంటి సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు చేసినట్టు తెలిసింది. పక్కనే ఉన్న హనుమాన్ గుడికి ఇప్పడికి దళితులను గుడిలోకి రానివ్వరు అంటే ఇక్కడ కులవివక్షత వికృత రూపం ఎంత పెద్ద ఎత్తున ప్రజల మెదల్లో నాటుకుపోయిందో ఇట్టే అర్థం అవుతుంది.

**నర్సాపూర్ సిఐ వివరణ :**

ఎల్లాపూర్ అంబేద్కర్ విగ్రహ స్వంసం పై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వివరణ కోరగా.. ఘటన లొ అనుమానితుల పై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ జాన్ రెడ్డి వివరించారు.

# అంత్యక్రియలకు మాజీ ఎంపీటీసీ ఆర్థిక బరోసా



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మేటిచందాపురం గ్రామపంచాయతీకి చెందిన గిరి మారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మారయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహానికి పూలమాల వేసి అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలను, వారి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లపంగి భిక్షం, దొడ్డి శ్రీను ,గిరి యాదయ్య ,గుయ్యని కృష్ణ గుయ్యని లింగయ్య, గిల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ విగ్రహాల జోలికొస్తే ఖబర్దార్

- ఏ ఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దళిత రత్న సాయమోళ్ల నర్సింగ్ రాజ్
- విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై రాజ ద్రోహం కేసు పెట్టాలి
- పోలీసులకి పిర్యాదు చేసిన దళిత బహుజన సంఘాల నాయకులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామంలో కొందరు పెత్తందారులు అంబేద్కర్ విగ్రహం కుడి చేతి, ముఖం ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మండిపడ్డారు. సోమవారం ఎల్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కుల వివక్షత, అంటరానితనం నేటికీ గ్రామాలలో రాజ్యమేలుతుందని ఆయన మండిపడ్డారు. కులం, మతం, వర్గం, ప్రాంతం అనే తేడా లేకుండా భారతీయులందరూ సమానమే అని చాటిచెప్పిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. మహిళలు, పురుషులతో సమానమే అని చాటి చెప్పిన మహనీయుడన్నారు. భారతదేశానికి రాజ్యాంగ రూపకల్పన చేసినటువంటి గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని కుడి చేతి, ముఖం ధ్వంసం చేసిన దుండగల పై వెంటనే రాజద్రోహం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని నర్సింగ్ రాజ్ డిమాండ్ చేశారు. లేనియెడల దళిత సంఘాలను కూడగట్టి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం బియస్పి పార్టీ సీనియర్ నాయకుడు శాంతయ్య, బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ల జనార్దన్ గౌడ్, బిఎస్పి పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కె.పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దప్పు సత్యం, నర్సింలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.